بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hazrat Khalifatul Masih V 19.08.2022 (Telugu)**

# హజ్రత్ అబూబక్ర్ (రజి) హయాంలో అరబ్ బయట దౌర్జన్యమునకు పాల్పడుతున్న వ్యతిరేకులతో జరిగిన యుద్ధముల ప్రస్తావన

*హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 19.08.2022 తేదీన - మస్జిద్ ముబారక్, ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము*

**అష్హదు అల్లా ఇలాహ ఇల్లల్లాహు వహ్దహు లా షరీకలహు వ అష్హదు అన్న ముహమ్మదన్ అబ్దుహు వ రసూలుహు. అమ్మా బఅదు ఫఅవూజు బిల్లాహి మినష్షైతా నిర్రజీమ్- బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీం - అల్ హమ్దు లిల్లాహి రబ్బిల్ ఆలమీన్ - అర్రహ్మా నిర్రహీం - మాలికి యౌమిద్దీన్- ఇయ్యాక నఅబుదు వ ఇయ్యాక నస్తయీన్ - ఇహ్దినస్సిరాతల్ ముస్తఖీమ- సిరాతల్లజీన అన్ అమ్త అలైహిం ఘైరిల్ మఘ్జూబి అలైహిం వలజ్జాల్లీన్. (ఆమీన్)**

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి. బద్రి అనుచరుల ప్రస్తావనలో భాగంగా హజ్రత్ అబూబక్ర్ సిద్దీఖ్ (రజి) ఖిలాఫత్ కాలములో జరిగిన సంఘటనల ప్రస్తావన క్రమంలో నేడు సిరియా వైపు ముందడుగు వేయుట గురించి ప్రస్తావించబడును.

వారు (రజి) తిరుగుబాటులైన ధర్మభ్రష్టులను అణగదొక్కిన తర్వాత అరబ్ దేశము పటిష్టమయ్యెను. కావున వారు బయటి నుండి దౌర్జన్యమునకు పాల్పడుతున్న వ్యతిరేకులలోని రోమ్ దేశస్తులు (సిరియా దేశము అనగా ప్రస్తుతం షామ్ దేశమును సిరియా అని పిలుస్తున్నారు, ఈ దేశ ప్రభుత్వమును రోమ్ ప్రభుత్వమని అక్కడి చక్రవర్తిని ఖైసరె రోమ్ అనే బిరుదుతో పిలుస్తారు)తో యుద్ధము చేయుట గురించి ఆలోచించిరి. కాని అప్పటి వరకు ఈ విషయము ఎవరికి చెప్పలేదు. ఈ మథనపడుతున్న సమయములోనే హజ్ర్ షురహ్బీల్ బిన్ హసన (ర.జి.) వారి (రజి) వద్దకు హాజరై ఇట్లు వేడుకొనిరి. ఓ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఖలీఫా గారు! మీరు సిరియాలో యుద్ధము చేయుట గురించి ఆలోచిస్తున్నారా? వారిట్లు (రజి) ఇట్లు సమాధానమిచ్చిరి. అవును. చేయాలని వుంది కాని ఇప్పటి వరకు నేనెవరికి చెప్పలేదు. కాని నువ్వెందుకు ఇలా అడుగుతున్నావు? వారు నేనొక స్వప్నము చూశానని చెప్పి, వినిపించిరి.

సుదీర్ఘమైన ఈ స్వప్నము విని హజ్రత్ అబూబక్ర్ (రజి) ఇట్లనిరి. నువ్వు చల్లగా వుందువుగాక! నువ్వు మంచి స్వప్నము చూశాను. మంచిగానే జరుగును. ఇన్ షా అల్లాహ్. నువ్వు ఈ స్వప్నములో విజయ శుభవార్తతో పాటు నా మరణ వార్త కూడ అందించావు. ఈ విషయము తెలుపుతు వారి కండ్లలో కన్నీరు వచ్చెను. అనంతరం వారు (రజి) వారి స్వప్నమునకు పూర్తి భావము తెలిపిరి. ఇందులో విజయముల పూర్తి వివరములు, వారి (రజి) మరణవార్త వుండెను.

ఏదిఏమైనప్పటికి సిరియాను జయించుటకు సైన్యమును సిద్ధము చేయాలని సంకల్పించినప్పుడు వారు (రజి) సలహాల కొరకు హజ్రత్ ఉమర్ (రజి), హజ్రత్ ఉస్మాన్ (రజి), హజ్రత్ అలీ (రజి), హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ (రజి), హజ్రత్ తల్హా (రజి), హజ్రత్ జుబైర్ (రజి), హజ్రత్ సాద్ బిన్ అబీ వఖ్ఖాస్ (రజి), హజ్రత్ అబూఉబైదహ్ బనిల్ జర్రాహ్ మరియు బదర్ వీరులలోని పెద్ద పెద్ద ముహాజిర్లు, అన్సార్‌లతో పాటు ఇంకా ఇతర గొప్ప అనుచరులను పిలిపించుకొనిరి. ఈ అనుచరులు వారి (రజి) వద్దకు చేరుకున్నప్పుడు వారు (రజి) ఇట్లు ఉపదేశించిరి. అల్లాహ్ యొక్క అనేక వరములున్నాయి. కర్మలు వాటికి తూగవు. ఈ విషయములో అల్లాహ్‌ను చాలా స్థుతించుము. ఎందుకనగా అతడు మీపై కరుణించి మిమ్ములను ఒక కలిమా (వాక్కు)పై సమావేశపర్చెను. నేడు అరబ్ మొత్తం ఒక సమాజముగా,

ఒకే తల్లిదండ్రుల సంతానముగా మారెను. వారిని రోములతో యుద్ధము చేయుటకు సిరియా పంపాలని నా అభిప్రాయము. వారిలో మరణించినవారు అమరులగుదరు, వారిలో బ్రతికిన వారు ఇస్లాం ధర్మమును రక్షిస్తు జీవింతురు.

హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ (రజి) ఇట్లు వేడుకొనిరి. అల్లాహ్ ప్రమాణముగా! సత్కార్యములో మీ కంటే ముందుకు వెళ్ళాలని మేమెప్పుడు ఆశించినా ఎల్లప్పుడు మీరే ముందంజ వేసిరి. అల్లాహ్ ప్రమాణముగా! మీరిప్పుడు ప్రస్తావించిన ఈ విషయమును చర్చించు ఉద్దేశముతో ఇంతకుముందే నేను మీ (రజి)తో భేటీ కావాలని భావించితిని. నిశ్చయముగా మీ అభిప్రాయము సరైనదే. అల్లాహ్ తఆలా మీకు సరైన విషయ జ్ఞానమును ప్రసాదించాడు. సభికులందరు వారి (రజి) అభిప్రాయమును ధృవీకరిస్తు ఇట్లు వేడుకొనిరి. మేము మీ (రజి) మాట వింటాము, విధేయత వహిస్తాము, అవిధేయత వహించము, మీరిచ్చిన పిలుపును తు.చ. పాటించెదము.

వారి (రజి) ఆదేశముతో హజ్రత్ బిలాల్ (రజి) ప్రజలలో ఇట్లు ప్రకటన చేసిరి. ఓ ప్రజలారా! తమ శత్రువులైన రోములతో యుద్ధము చేయుటకు సిరియాకు వెళ్లండి, ముస్లిముల సైన్యాధ్యక్షులుగా హజ్రత్ ఖాలిద్ బిన్ సయీద్ (రజి) నియమించబడిరి. సిరియా దేశ విజయముల పరంపరలో మొట్ట మొదట హజ్రత్ అబూబక్ర్ (రజి) హిజ్రి 13వ సం॥లో ఒక సైన్యమును హజ్రత్ ఖాలిద్ బిన్ సయీద్ (రజి) వెంట పంపిరి. మరొక కథనముతో తెలియునదేమనగా మార్గభ్రష్టులకు విరుద్ధంగా 11 సైన్యములను పంపిరి. అప్పుడే హజ్రత్ ఖాలిద్ బిన్ సయీద్ (రజి)ను సిరియా సరిహద్దుల రక్షణ కొరకు తైమాకు వెళ్ళాలని ఆదేశించి తదుపరి ఆదేశములు రానంత వరకు తమ ప్రాంతమును వీడకూడదని వారికి సూచించి యుండిరి.

రోములకు వ్యతిరేకంగా యుద్ధము చేయుటకు మదీనావాసులతో పాటు ఇతర ప్రాంత ముస్లిములను కూడ హజ్రత్ అబూబక్ర్ (రజి) సన్నద్ధము చేయడం మొదలు పెట్టిరి. యుద్ధములో పాల్గొనాలని ఆసక్తి కలిగించిరి. ఇదే ఉద్దేశముతో వారు (రజి) యెమెన్ ప్రజలకు ఒక ఉత్తరము వ్రాసి, దానిని హజ్రత్ అనస్ బిన్ మాలిక్ (రజి) చేత పంపించిరి. వారు (రజి) యెమెన్ వాసులకు చాలా ప్రభావరీతిలో సందేశము అందించిన తర్వాత మదీనా చేరుకొని వారి రాక శుభవార్త హజ్రత్ అబూబక్ర్ (రజి) కు అందించిరి.

మరో వైపు హజ్రత్ ఖాలిద్ బిన్ సయీద్ (రజి) తైమా చేరుకొని అక్కడే విడిది చేసిరి. చుట్టుప్రక్కల వున్నటువంటి అనేక సమూహములు వచ్చి వారితో కలిసిపోయినవి. ఈ పెద్ద సైన్యము గురించి రోములకు తెలిసినప్పుడు తమ అధీనములో వున్న అరబ్బులతో సిరియా యుద్ధము కొరకు సైన్యములను అడిగిరి. హజ్రత్ అబూబక్ర్ (రజి) కు వ్రాతపూర్వకంగా తెలిపిన తర్వాత వారు (రజి) హజ్రత్ ఖాలిద్ బిన్ సయీద్ (రజి)కు ఇట్లు వ్రాసి పంపిరి. మీరు ముందుకు వెళ్లండి, ఏమాత్రం భయపడకండి, సహాయము అల్లాహ్‌తో కోరండి. వారు (రజి) రోముల వైపు ముందడుగు వేయగా రోములు పారిపోయినందున వారు (రజి) వారి ప్రాంతమును వశపరచుకొనిరి. ఇలా వారి వద్ద వున్న అధికులు ఇస్లాంలో చేరిపోయిరి. హజ్రత్ అబూబక్ర్ (రజి) కు ఈ సమాచారము అందించగా వారిట్లు ఆదేశము పంపిరి. మీరు ముందుకు వెళ్లండి, కాని వెనుక నుండి శత్రువు దాడి చేసే అవకాశము లభించే విధంగా ముందుకు వెళ్లకండి. వారు (రజి) ముందుకు వెళ్తూ బాహాన్ నామము గల పాద్రిని, అతని సైన్యమును ఓడించిరి. చాలా మందిని హతమార్చిరి. కాని బాహాన్ పారిపోయి దమిష్క్‌లో ఆశ్రయము పొందెను. ఈ సమాచారము హజ్రత్ అబూబక్ర్ (రజి) కు అందించి హజ్రత్ అబూబక్ర్ (రజి)తో మరింత సైనిక సహాయము కోరగా వారు (రజి) జైషుల్‌బదాల్ నామము గల సైన్యమును సహాయము కొరకు పంపిరి.

అనంతరం హజ్రత్ అబూబక్ర్ (రజి) ప్రజలను సిరియా యుద్ధము కొరకు ఉత్సాహపరుస్తు హజ్రత్ వలీద్ బిన్ అఖ్బ (రజి)ను వారి (రజి) సహాయము కొరకు సిరియా చేరుకోవాలని ఆదేశించిరి.

వారు వారి వద్దకు చేరుకున్నప్పుడు మదీనా ప్రజలు తమ సోదరుల సహాయము కొరకు ఉత్కంఠతో వున్నారని, హజ్రత్ అబూబక్ర్ (రజి) సైన్యములను పంపుటకు తగిన ఏర్పాట్లు చేస్తున్నారని తెలిపిరి. ఇది విని వారు (రజి) సంతోషమును తట్టుకోలేకపోయిరి. రోములను జయించు సత్కారము తనకే లభించాలని హజ్రత్ వలీద్ బిన్ అఖ్బ (రజి)తో కలిసి రోముల అఖండ సైన్యముపై దాడి చేయాలని సంకల్పించిరి. రోముల సైన్యమునకు సైన్యాధికారి బాహాన్ నాయకత్వము వహిస్తుండెను. ఇలా వారు (రజి) దాడి చేస్తున్నప్పుడు విజయ కాంక్షతో వర్తమాన ఖలీఫా ఆదేశమును విస్మరించిరి. తమ వెనుక స్థితిని మరచిపోయిరి. ఇతర నాయకులు చేరుకోకముందే రోములతో యుద్ధము మొదలు పెట్టిరి. వారు (రజి) శత్రువుల సైన్యములో ముందుకు వెళ్తూపోయిరి. అప్పుడు వారితో హజ్రత్ వలీద్ బిన్ అఖ్బ (రజి)తో పాటు హజ్రత్ జుల్‌కలా (రజి), హజ్రత్ ఇక్రమ (రజి) కూడ వుండిరి. హజ్రత్ ఖాలిద్ బిన్ సయీద్ (రజి) తమ కుమారుడు, ఇంకా అనేక సహచరులు బాహాన్ చేతిలో అమరులైనారని తెలుసుకొని అక్కడి నుండి పారిపోయిరి. అనంతరం ఇంకా అనేక మంది కూడ సైన్యము నుండి దూరమైరి. కాని హజ్రత్ ఇక్రమ (రజి) తమ స్థానమును వీడకుండా ముస్లిములకు సహాయము చేస్తూ వుండిరి. బాహాన్ అతని సైనికులు హజ్రత్ ఖాలిద్ బిన్ సయీద్ (రజి)ను వెంబడించకుండా నిలువరించిరి. వారు ఓటమికి గురై మక్కా మదీనాకు మధ్య వున్న ఒక ప్రాంతము జుల్‌మర్ర చేరుకొనిరి. ఈ విషయము హజ్రత్ అబూబక్ర్ (రజి)కు తెలియగా వారు (రజి) అసంతృప్తిని వ్యక్తపరచిరి. మదీనాలో ప్రవేశమునకు అనుమతి ఇవ్వలేదు. కాని తార్వత అనుమతి లభించగా మదీనాలో ప్రవేశించి వారు (రజి) తన తప్పుకు క్షమాపణలు కోరిరి.

హజ్రత్ ఖాలిద్ బిన్ సయీద్ (రజి) ఈ ఓటమి తర్వాత కూడ హజ్రత్ అబూబక్ర్ (రజి) సంకల్పము, ఉత్సాహములో ఎలాంటి తేడా రాలేదు. హజ్రత్ ఇక్రమ (రజి), హజ్రత్ జుల్‌కలా (రజి) ఇస్లామీయ సైన్యమును శత్రువు బారిన పడకుండా రక్షించుకొని సిరియా సరిహద్దులకు తిరిగి వచ్చారని, సహాయము కొరకు నిరీక్షిస్తున్నారని వారికి తెలిసినప్పుడు ఒక్క క్షణం వృథా చేయకుండా మరింత సైనిక సహాయము పంపుటకు ఏర్పాట్లు ప్రారంభించిరి. వారు ఇందుకు నాలుగు పెద్ద పైన్యములను సిద్ధము చేసి సిరియాలోని వివిధ ప్రాంతములకు పంపిరి. సైనిక సహాయముగా పంపబడుతున్న వాటిలో మొదటి సైన్యము హజ్రత్ యజీద్ బిన్ అబూసుఫ్యాన్ (రజి) నాయకత్వములో బయలు దేరెను. దీని ఉద్దేశము దమిష్క్‌ను జయించుట, మిగతా మూడు సైన్యములకు సహాయమందించుట నిర్ణయించబడెను. ఈ సందర్భముగా హజ్రత్ యజీద్ (రజి) ఉపదేశము చేస్తూ హజ్రత్ అబూబక్ర్ (రజి) ఇట్లనిరి. ప్రజల లో అందరికంటే ఎక్కువ తన కర్మలతో అల్లాహ్ సాన్నిహిత్యము పపొందువాడే అల్లాహ్‌కు అందరి కంటే ఎక్కువ సమీపములో వుండును. నువ్వు నీ సైన్యము వద్దకు చేరుకున్నప్పుడు వారితో మంచిగా వ్యవహరించుము. వారితో సత్ప్రవర్తన చూపించుము. వారికి ఉపదేశము చేసినప్పుడు సంక్షిప్తంగా చేయుము. ఎందుకనగా అధిక ప్రసంగం చాలా విషయాలను మరచిపోయేలా చేస్తుంది. తమను తాము సన్మార్గము లో నడిపించుము. తద్వారా ప్రజలు స్వయంగా సన్మార్గములో నడుస్తారు. నమాజులను నిర్ణీత ఘడియలలో రుకూలు, సజ్దాలు పూర్తి చేస్తు సలుపుము. వాటిలో రోధన, దుఃఖమును కలిగించు కొనుము. శత్రువుల దూతలు మీ వద్దకు వచ్చినప్పుడు సాధ్యమైనంత వరకు తక్కువ నిలుపుకొని, త్వరగా పంపండి. వారిని తమ సైన్య సమూహములో వుంచుము, తమ ప్రజలను వారితో మాట్లాడనివ్వకుము. మీరు స్వయంగా వారితో మట్లాడుతున్నప్పుడు తమ రహస్యములను తెలుపకుము. లేనిచో మీ వ్యవహారము లు అనుమానాస్పదమై పోవును. సలహా కోరిన వారికి ప్రతి చిన్న విషయము తెలుపుము. తద్వారా అతడు సరైన సలహా ఇవ్వగలడు. ఇలా సాధ్యమైనంత వరకు తక్కువ నష్టము వాటిల్లును. రాత్రి పూట తమ మిత్రులతో మాట్లాడుము. మీకు చాలా వార్తలు తెలిసి పోవును. రక్షణ బృందములో ఎక్కువ మందిని వుంచుము. వారిని తమ సైన్యములో కలియతిరగనివ్వుము. అకస్మాత్తుగా ఎవరిక చెప్పకుండా

వారి స్థావరాలను పరీక్షించవలెను. రక్షణ స్థావరంలో నిర్లక్ష్యము వహిస్తున్న వ్యక్తిని గట్టిగా మందలించుము. శిక్షించుటలో హద్దులు దాటరాదు. రాత్రి ఆరంభములో డ్యూటీని పొడిగించుము. ఎందుకనగా అప్పుడు జాగారం చేయుట సులభమగును. రాత్రి చివరి భాగములో డ్యూటీల సమయం తగ్గించుము. శిక్షకు అర్హుడైన వ్యక్తిని శిక్షించుటకు భయపడకుము. ఇందులో తగ్గింపు చేయకుము. శిక్షించుటలో తొందర పడకుము, కాని పూర్తిగా నిర్లక్ష్యము వహించకుము. తమ సైన్యము చెడిపోతున్నను ఏమి తెలియనట్లు వుండకుము. వారి రహస్యములు తెలుసుకొని వారిని అవమానపర్చకుము. వారి రహస్య విషయములను ప్రజలకు తెలుపకుము. వారి బహిర్గతముతో సరిపెట్టుకొనుము. అనవసర వ్యక్తులతో కూర్చొనకుము. నిజమైన విశ్వసనీయులతో కూర్చొనుము. శత్రువు ఎదురుపడినప్పుడు స్థిరంగా వుండుము. పిరికివానిగా మారకుము లేనిచో ప్రజలు కూడ పిరికివారగుదురు. యుద్ధ శత్రువుల సామాగ్రిలో అవనీతికి పాల్పడకుము. తద్వారా లేమితనము దగ్గరగును, విజయము, సహాయము కోల్పోవుదురు. హుజూరె అన్వర్ ఇట్లనిరి. ఇదొక సంపూర్ణ ప్రణాళిక. ప్రతి నాయకుడికి, ప్రతి పదవిదారునికి, సేవకులకు, ఆచరణకర్తలకు చాలా ముఖ్యమైనది.

రెండవ సైన్యమునకు ఆరంభములో ఇస్లాం సస్వీకరించిన వారి నుండి, పవిత్ర ఖిలాఫత్ కాలములోని ప్రఖ్యాత సైన్యాధ్యక్షుడు హ్రజత్ షురహ్‌బీల్ బిన్ హసన కాగా మూడవ సైన్యమునకు ఇస్లాం సమాజ న్యాసకులు, స్వర్గ శుభవార్త పొందిన సప్త అనుచరులలో ఒకరైన అదృష్టవంతులు హ్రజత్ అబూఉబైదహ్ బిన్ అల్‌జర్రాహ్ నాయకులుగా వుండిరి. వీరికి తోడుగా అరబ్ అశ్వారోహణులలో ఒకరైన గొప్ప స్థాయి గల వ్యక్తి హ్రజత్ ఖైస్ బిన్ హుబైరహ్ (రజి)ను పంపిరి. మిగతా విషయములు తర్వాత ప్రస్తావించబడునని హుజూరె అన్వర్ తెలిపిరి.

12 ఆగస్టు 2022వ తేదీన రబ్వాలో అమరులైన దారుర్రహ్మత్ వీధి నివాసులు అబ్దుల్‌ఘనీ గారి కుమారులు గౌ॥ నసీర్ అహ్మద్ గారి సద్గుణములు, వివరములను హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా విస్తారంగా తెలిపిరి. జుమా నమాజ్ తర్వాత వారి పరోక్ష అంత్యక్రియ ప్రార్థన చదివింతునని కూడ ప్రకటించిరి.

**అల్ హందులిల్లాహి నహ్‌మదుహు వనస్తఈనుహు వనస్తఘ్‌ఫిరుహు వ నూమిను బిహి వ నతవక్కలు అలైహి వ నవూజు బిల్లాహి మిన్ షురూరి అన్‌ఫుసినా వ మిన్ సయ్యిఆతి ఆమాలినా మ(ంయ్యహ్‌దిహిల్లాహు ఫలా ముజిల్లలహు వమ(ంయ్యుజ్‌లిల్‌హు ఫలా హాదియలహు వనష్‌హదు అల్లా ఇలాహ ఇల్లల్లాహు వనష్‌హదు అన్న ముహమ్మదన్ అబ్‌దుహు వ రసూలుహు. ఇబాదల్లాహి రహిమకుముల్లాహి ఇన్నల్లాహ యఅమురు బిల్ అద్‌లి వల్ ఇహ్‌సాని వ ఇయితా ఇజిల్ ఖుర్బా వ యన్‌హా అనిల్ ఫహ్‌షాఇ వల్ మున్‌కరి వల్ బఘిఇ యఇజుకుం లఅల్లకుం తజక్కరూన్. ఉజ్‌కురుల్లాహ యజ్‌కురుకుం వద్‌వూహు యస్తజిబ్‌లకుం వలజిక్‌రుల్లాహి అక్బర్.**

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*

BOOK POST (PRINTED MATTER)

| From, | To, |
|---|---|
| ........................................ | ........................................ |
| ........................................ | ........................................ |
| ........................................ | ........................................ |
| ........................................ | ........................................ |